# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 64 పేజీలు - 6 సోమవారం 27 జనవరి 2025


## హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26:హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌లోపల ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భారత్ మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారత మాతకు మహా హారతి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు పటాకులు కాల్చడంతో హుస్సేన్ సాగర్‌లోని రెండు బోట్లకు నిప్పంటుకుంది.ఒక్కసారిగా ఒక్కసారిగా వ్యాపించిన మంటలతో బోట్లు కాలి బూడి దయ్యాయి. పడవల్లో ఉన్న పలువురికి గాయాలు అ య్యాయి. ప్రమాదం జరిగినప్పుడు బోట్లలో ఉన్న 15 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. గాయపడిన డీ సునీల్ (35), ప్రణీత్ (32) సికింద్రాబాద్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

● చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26: ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు నూతన సంక్షేమ కార్యక్రమాలను కొడంగల్ శాసనసభ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్రానికి అంకితం చేశారు.నారాయణపేట జిల్లా కోస్గీ మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంక్షేమ పథకాలను పలువురు ఎంపికైన లబ్దిదారులకు పత్రాలను అందించడం ద్వారా ముఖ్యమంత్రి ఈ సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను తాము నిలబెట్టుకున్నామని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని రీతిలో ఉద్యోగాలు ఇచ్చామని, అదే విధంగా కొత్త పథకాలు అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం మొదలెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. జనవరి 26 న బ్యాంకులకు సెలవు రోజు అయినందున అర్ధరాత్రి తర్వాత రైతు భరోసా కింద రైతు ఖాతాల్లో ప్రతి ఎకరాకు 6 వేల చొప్పున డబ్బు జమవుతుందని చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రజా పాలన అంటే అధికార యంత్రాంగం ప్రజల దగ్గరకు

వివరాలు 2లో

## ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుంది: ప్రధాని మోదీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 26: దేశ ప్రజలందరికీ ప్రధాని మోదీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మనం మన అద్భుతమైన గణతంత్ర వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా మన అభివృద్ధి ప్రయాణం ప్రజాస్వామ్యం, గౌరవంతోపాటు ఐక్యతగా దేశ అభివృద్ధి ప్రయాణం సాగేలా మార్గాన్ని రూపొందించిన మహనీయులందరికీ నివాళులర్పిస్తున్నా. ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందని, బలమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయత్నాలను బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నా అంటూ ఎక్స్ వేదిగా పోస్ట్ చేశారు.76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాయకత్వంలో న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో రిపబ్లిక్ డే కార్యక్రమం ప్రారంభమైంది.

## మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లడిగారా?

●భట్టి విక్రమార్కపై కేటీఆర్ ఫైర్



తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేషన్ కార్డు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను అమలు చేస్తామని భట్టి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా అని నిలదీశారు.మండలానికి ఒక గ్రామంలోనే మీ గ్యారెంటీ కార్డులు ఇచ్చారా ? మండలానికి ఒక గ్రామంలోనే మీ ఎన్నికల ప్రచారం చేశారా ? మండలానికి ఒక గ్రామంలోనే ప్రజలను ఓట్లేయమని అడిగారా ? మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారా అని భట్టి విక్రమార్కను కేటీఆర్ ప్రశ్నించారు. నాడు "అందరికీ అన్నీ.." అని.. నేడు "కొందరికే కొన్ని.." పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ మీ నయవంచనను క్షమించదని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు.. రాష్ట్రంలోని ప్రతి మండలం.. ప్రతి గ్రామంలోని.. ప్రతి ఇంటా.. అబద్ధపు హామీలను ఊదరగొట్టి.. "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అని మండిపడ్డారు.



## గవర్నర్ చేతుల మీదుగా 13 మంది అధికారులకు ప్రభుత్వ అవార్డుల ప్రధానం

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనతో పాటు పలు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన 13 మంది అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక పురస్కారాలను అందజేశారు. నేడు పరేడు గ్రౌండ్ లో జరిగిన రిపబ్లిక్ వేడుకల లో ఈ అవార్డు లు ప్రధానం చేసారు.1. విక్రమ్ సింగ్- అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్, 2. ముషారఫ్ ఫరూఖీ-చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,3. అనురాగ్ జయంతి-జోనల్

వివరాలు 2లో

## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

●ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్వీ 15ఎఫ్ రాకెట్..!



తొలి అక్షరం/శ్రీహరికోట,జనవరి 26: ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రేవశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఎన్‌వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్‌వీఎస్-01లో ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్ట నున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది. అయితే, జీఎస్ఎల్వీ-15 రాకెట్‌తో ఎన్‌వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది.



## రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు : ఎమ్మెల్సీ కవిత

తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26: నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయమని అన్నారు. ఇది రాష్ట్రాల హక్కులను హరించడమేనని ఎమ్మెల్సీ కవితఅన్నారు. ఆదివారం తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత రాజ్యాంగం పై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పనితీరు ఉందన్నారు. కింది స్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ, బాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి మీకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వము అని మాట్లాడుతున్నారు.రాజ్యాంగంలో ఉన్న ఫెడరల్ స్ఫూర్తి ఏమైనట్లు అని సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వాటికి లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నాడు.

వివరాలు 2లో

## 'ఇందిరమ్మ'ను హేళన చేస్తే చూస్తూ ఊర్కోం: పొన్నం





తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26: స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం గాంధీభవన్‌లో జాతీయ పతాకా విష్కరణ అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ గృహనిర్మాణాలకు సంబంధించి కేంద్రం నిధుల మంజూరు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా.. ఎలా ఇవ్వరో మేము చూస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మపై అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదు, ఇందిరాగాంధీని నాడు అటల్ బీహారీ వాజ్‌పేయి కాళీమాతతో పోల్చిన విషయాన్ని మరువరాదన్నారు. గత పది నెలల కాలంలో జీఎస్టీ రూపంలో రూ.37 వేల కోట్లు కేంద్రం వసూలు చేసింది, కేంద్రం తెలంగాణకు ఇచ్చింది ఎంత అని ఆయన ప్రశ్నించారు. దీన్ దయాల్ అంత్యోదయ, దీన్ దయాల్ గృహ జ్యోతి వంటి పేర్లు పథకాలకు ఎందుకు పెట్టారు, వాళ్లు ఏమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేసారా అని మంత్రి పొన్నం నిలదీశారు.

వివరాలు 2లో

## మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

- ఏడుగురు మృతి



తొలి అక్షరం/మామునూరు,జనవరి 26: వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం మామునూరు వద్ద భారత్ పెట్రోల్ పంప్ సమీపం రైలు పట్టాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రైలు పట్టాలు ఆటోపై పడ్డాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని రైలు పట్టాల కింద ఇరుక్కున్న

వివరాలు 2లో

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి ప్రజల చేత, ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల చేత విజ్ఞప్తులు తీసుకొని పరిష్కరించాలి. అందుకే అధికారులను గ్రామాలకు పంపించాం. ఈరోజు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, పేదల ఇండ్లకు ఉచిత కరెంట్, వ్యవసాయనికి ఉచిత కరెంట్, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, రైతు రుణమాఫీ, ఏ కార్యక్రమమైనా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి అడుగుతున్నారు.అధికారులు వచ్చింది మీ సమస్యలు తెలుసుకోవడానికి. కానీ కొందరు కావాలని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులకు పూర్తి వివరాలు ఇవ్వండి. వాటన్నింటినీ క్రోడీకరించి సంక్షేమ పథకాలు అమలు చేసే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది.మార్చి 31 లోపు తెలంగాణలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ప్రతి సెగ్మెంట్ లో 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం. ఇందుకు ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది.రుణమాఫీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే సిలిండర్, పేదవాడి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు సరిపోవు. పేదవారిని ఇంకా ఆదుకోవాలన్న ఆలోచనతోనే కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టాం.ఏటా 20 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా కింద ఎకరాకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. భూమి లేని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీనవర్గాలను ఆదుకోవడానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం కింద ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. ఈ పథకం కింద దాదాపు 10 లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది.గత పదేండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదు. అధికారులెవరూ గ్రామాల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. ప్రజా పాలనలో అధికారులను గ్రామాలకు పంపించి గ్రామసభలు పెట్టి వివరాలు సేకరించమన్నాం. ప్రతి ఆరు నెలలకు క్రమం తప్పకుండా అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. కొత్త సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా 13 మంది అధికారులకు ప్రభుత్వ అవార్డుల ప్రధానం

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్, జీహెచ్ఎంసీ, 4. ఎస్.హరీశ్-స్పెషల్ కమిషనర్ అండ్ ఎక్స్ అఫిషియో స్పెషల్ సెక్రెటరీ, జీఏ 5. ఈవీ నరసింహారెడ్డి- కమిషనర్- పాఠశాల విద్యా డైరెక్టర్6. అనుదీప్ దురిశెట్టి- హైదరాబాద్ కలెక్టర్7. కర్నాటి వరుణ్ రెడ్డి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, 8. కె.విద్యా సాగర్ - ఓఎస్డీ చీఫ్ సెక్రటరీ, 9. జి. రాజేశ్వర్ రెడ్డి -ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్, 10. మామిడి హరికృష్ణ- సంస్కృతి డైరెక్టర్, 11. నరసింగ రావు- ఆర్ అండ్ బీ సూపరింటెండెంట్ ఇంజినీర్, 12. కె.మనోహర్ బాబు- ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, 13. వి.సర్వేశ్ కుమార్ - సీఎస్ ఆఫీస్ సీనియర్ కన్సల్టెంట్

# అట్టహాసంగా ఏకశిలా జూనియర్ కళాశాలల స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్

- దేశం బలం దాని ఆయుధాలలో కాదు..యువత జ్ఞానంలో ఉంది
- బి. తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు
- విద్యే విత్తనం, విద్యార్థి దేశ భవిష్యత్తును పండించే తోటమాలి
- కాసర్ల శ్యామ్ సినీ గేయ రచయిత
- యువతే మన భవిష్యత్తుకు ఆశాకిరణం
- చైర్మన్ ఏకశిల విద్యాసంస్థలు డా.తిరుపతి రెడ్డి











**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ),జనవరి26:** ఏకశిలా జూనియర్ కళాశాలల వారు సంయుక్తంగా నిర్వహించిన స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా, విజయవంతంగా ఏకశిల ఈ -టెక్నో స్కూల్, పున్నేలు, ఐనవోలు నందు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు,కాసర్ల శ్యామ్, సినీ గేయ రచయిత,గాయకుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మామునూరు,బి. తిరుపతి మాట్లాడుతూ...మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎన్నో ఆశలతో,ఆశయాలతో మిమ్ములని ఉన్నతస్థాయిలో ఉండాలని అనుకుంటారని వారి ఆశలను ఆశయాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని తెలిపారు.స్వామి వివేకానంద చెప్పినట్లు బాహ్య సౌదర్యం కొనంటే అంత: సౌదర్యం గొప్పదని కావున విలువలతో కూడిన క్రమశిక్షణ జీవితం అవలంబించాలని కోరారు. కాలం విలువ గుర్తించిన వారే విజయ సోపానాలు పొందుతారని, ఎవరి సమయం వారికి మంచి మంచి అవకాశాలు ఇస్తుంది కానీ, దానిని సద్వినియోగం చేసుకున్న వారే విజేతలుగా నిలుస్తారన్నారు. మనం చేసే కృషిని బట్టే ఫలితాలు ఉంటాయని, కాలంతో యుద్ధం ,కష్టంతో సావాసం చేస్తేనే విజయం నీవశమవుతుందని తెలిపారు.సినీ గేయ రచయిత, గాయకుడు ,కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ...ఈరోజు మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మనం ఎంత ఉన్నత స్థాయిలో నిలిచామనేది అనేది ముఖ్యమని, అందరి జీవితాలు ఒకేలా మొదలైతాయని కానీ ఎవరైతే కృషి, పట్టుదల తో ముందుకు వెళ్తారో వారే విజేతలు అవుతారని తెలిపారు. సోమరిగా బతకడం సులభమే కానీ, ఏ రోజైతే తనకు తాను మారుతానని నిర్ణయం తీసుకున్న సమయం కష్టంగానే ఉండవచ్చు కానీ అది మిమ్మల్ని ఉన్నతస్థాయిలో ఉంచుతుందని తెలిపారు.ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని, ఉపాధ్యాయుల సమిష్టి కృషిని, యాజమాన్య ఆశయాలను దృష్టిలో ఉంచుకొని మనసు నియంత్రతో కష్టపడి కాక ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించడమే మాకు ఇచ్చే గొప్ప గురుదక్షిణ అన్నారు. అదేవిధంగా ఏకశిలా విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో సాధించిన విజయాలు ఏకశిలా కీర్తి ప్రతిష్టలను జాతీయస్థాయిలో విజయ డంకా మోగించాయనిడంలో అతిశయోక్తి లేదని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం పూర్తి ఫీజు మినహాయింపు ఉంటుందని, అంతేకాక ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, ఐఐటి నీట్ పోటీ పరీక్షల్లో అర్హులైన విద్యార్థులకు నగదు పారితోషికం ప్రకటించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు బేతి కొండల్ రెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి,కళాశాలల ప్రిన్సిపల్స్ ఇ. తిరుపతి రెడ్డి,జి.సుధాకర్ రెడ్డి,ఎస్ రాజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'ఇందిరమ్మ'ను హేళన చేస్తే చూస్తూ ఊరోక్కోం: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్రం నుంచి అదనంగా నిధులు ఎందుకు తీసుకురారు ? అని ప్రశ్నించారు.

**కేటీఆర్‌కు కౌంటర్...** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ వాళ్లకు జీర్ణం కావడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పరోక్షంగా మాజీ మంత్రి కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. అసహనానికి కేటీఆర్ పరాకాష్ట, పథకాలకు ధరఖాస్తులు ఎందుకు అని అంటున్న కేటీఆర్ ఏ గ్రామానికి పోదామో నువ్వే డిసైడ్ చేయ్యి ఏఒక్క లబ్ధిదారుడికైనా అన్యాయం జరిగితే అప్పుడు అడుగు అని సూచించారు. పదేళ్ల బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.

## రాష్ట్రాల హక్కులను హరించే అధికారం కేంద్రానికి లేదు : ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి)

దేశమంతా తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడాలి అని అంటున్నారు. నేను ఆయనను తెలంగాణకు స్వాగతిస్తున్నా.. మీరు రాష్ట్రంలో అధికారంలో ఉన్నారు. మీరు చెబుతున్న రాజ్యాంగాన్ని ముందు తెలంగాణలో కాపాడాలని హితవు పలికారు .కొన్ని నెలల క్రితం ఆసిఫాబాద్‌లో మతకల్లోలాలు జరిగి వందలాది మంది నిరాశ్రులయ్యారు. వాళ్ల గురించి ఒక్క నాయకుడు కూడా మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్‌లో నెలల తరబడి ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి వాళ్లకు ఎలాంటి ఆర్థిక సహాయం గానీ నష్టపరిహారం కానీ అందలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు కనీసం వాళ్లను పరామర్శించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కనీసం అటు వైపు చూడలేదన్నారు. రాజ్యాంగ విలువలని తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సందర్భంలో విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించడాన్ని కవిత అభినందించారు.

## మామునూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

నలుగురు వ్యక్తులు బయటకు తీసి చికిత్స కోసం సమీ పంలోని ఆస్పత్రికి తరలించారు. ఈఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. లారీ ఖమ్మం నుంచి వరంగల్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుపై పడ్డ రైలు పట్టాలను జేసీబీ సాయంతో తప్పించారు.ఈ ప్రమాదంతో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డుకిరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## కురుమూర్తి గుడిలో ప్రమాణం చేసేందుకు రెడీనా.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడేవి అన్నీ అబద్ధాలే అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మహబూబ్ నగర్ పెండింగ్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని అన్నారు. తడిబట్టలతో పాలమూరు కురుమూర్తి గుడికి పోదామని.. ఎవరు పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారో ప్రమాణం చేద్దామా అని సవాలు విసిరారు. కురుమూర్తి గుడికి వస్తావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం అభినందన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది ఎవరని ప్రశ్నించారు. రెండు దశాబ్దాల పాటు నువ్వు ఉన్న తెలుగుదేశం పార్టీ, నువ్వు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీనే కదా పాలమూరు ప్రాజెక్టులను మోసం చేసిందని నిలదీశారు. పదేండ్లు తెలుగుదేశం పార్టీ, పదేండ్లు కాంగ్రెస్ పార్టీ మొత్తంగా 20 ఏండ్ల పాటు కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారని తెలిపారు. ఆ 20 ఏండ్లలో 26 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక.. నీళ్ల మంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టుల దగ్గరే పడుకొని రాత్రింబవళ్లు కష్టపడి 6 లక్షలకు పైగా ఎకరాలకు నీళ్లిచ్చామని చెప్పారు. ముఖ్యమంత్రిగా ఉండి అబద్దాలు చెప్తే నిజమవుతాయా అని మండిపడ్డారు.ఎన్నికల్లో ఎన్నో మాటలు చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కేసీఆర్ పెద్ద పెద్దోళ్ళకు రైతు బంధు ఇస్తున్నాడని అన్నారని.. కాంగ్రెస్ వచ్చాక అర్హులకే ఇస్తామన్నారని గుర్తుచేశారు. మరి ఇప్పుడేమైందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం 68 లక్షల మంది రైతులకు ఇస్తే.. కాంగ్రెస్ 70 లక్షల మంది రైతులకు ఇస్తామని అంటోందని తెలిపారు. మరి ఏమైంది నీ కోతలు అని ప్రశ్నించారు. పెద్దోళ్ళకు రైతు భరోసా ఎందుకు బంద్ చేయలేదని నిలదీశారు. ఆ రోజు ప్రజలను రైతులను రెచ్చగొట్టినావు.. నువ్వు చెప్పింది మోసం దగా అని అర్థమవుతుందని స్పష్టం చేశారు.

## పదేళ్లలో బిఆర్ఎస్సోళ్లు ఒక్క రేషన్ కార్డు ఇయ్యలే: మహేష్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 26:** తెలంగాణ తొలి పదేండ్ల కాలంలో పాలకులు అర్హులైన పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, ఒక్క ఇళ్లు కట్టించలేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంతపాలన చేసిన బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనతీరును జీర్ణించుకోలేకపోతుందని విమర్శించారు.బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనువాద సిద్దాంతాన్ని అమలుచేసేందుకు కేంద్రంలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కాషాయ ఎజెండాను అమలుచేసే ప్రయత్నంలో దేశ ప్రజలందరూ చూస్తుండగా పార్లమెంటులోనే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసి అవమానించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈ రోజు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ భరోసా కింద రూ.12 వేలు, రైతు భరోసా కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని పిసీసీ అధ్యక్షుడు గుర్తుచేశారు. రాజ్యాంగ బద్దంగా పాలన చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామని, హైదరాబాద్ మెట్రో విస్తరణ ఒక పెద్ద ముందడుగు, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఎల్లప్పుడూ పక్షాన ఉంటుందని తెలిపారు.అందుకే జై గాంధీ, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని, దీనికి ప్రజలంతా మద్దతు ప్రకటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అనిల్ యాదవ్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, చైర్మన్ లు శివసేనారెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్ పాల్గొన్నారు.

## పద్మ అవార్డుల విషయంలో కేంద్రం వివక్ష: సీఎం రేవంత్ అసంతృప్తి



**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 26:** పద్మ అవార్డుల అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.. అవార్డుల విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయాలని సీఎం యోచిస్తున్నారు.గద్దర్ (పద్మవిభూషణ్), చుక్కా రామయ్య (పద్మ భూషణ్), అండేశ్రీ (పద్మ భూషణ్), గోరేటి వెంకన్న (పద్మశ్రీ), జయధీర్ తిరుమలరావు (పద్మశ్రీ) వంటి ప్రముఖులకు పద్మ పురస్కారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు.వివిధ రంగాలలో వారు గణనీయమైన కృషి చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఈ వ్యక్తులను గుర్తించలేదని.. 4 కోట్లకు పైగా జనాభా ఉన్న తెలంగాణకు ప్రకటించిన 139 అవార్డుల్లో కనీసం 5 అవార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు.

## ఆకట్టుకున్న కస్తూరి భా గాంధీ పాఠశాల విద్యార్థుల నృత్యలు

● నృత్యా విచిత్ర వేష ధారణ..






**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 26 :**76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ,విచిత్ర వేష ధారణ అందరిని ఆకట్టుకు న్నాయి.మండలంలోని పెద్దవంగర కస్తూరి భా గాంధీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు భారత మాత,వందేమాతరం నృత్య ప్రదర్శన ప్రదర్శించి పాఠశాల ఎ ఓ గంగారపు స్రవంతి. ఉపాధ్యాయుచే ప్రశంశలు అందుకున్నారు.భారత వేష ధారణ ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


**- వేడుకల్లో పాల్గొన్న రాగిరి మోహన్ రెడ్డి,మల్లెల నర్సింగ్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి26:** సమాజం లో అన్ని వర్గాల వారు తమ హక్కులను, రాజ్యాంగం ద్వారా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని బిజెపి మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం నాచారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీర ప్రతాపరెడ్డి,బాలరాజు,రాజు, లింగమల్లు,వీరయ్య,నరేష్, ఎల్లేష్, అంజయ్య, శేఖర్, పాషా, సంజీవ్, సిద్ధులు,బాబు,బిక్షపతి, శంకర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్‌గా అవకాశం ఇచ్చి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

**- తొర్రూరు 4 వార్డు కౌన్సిలర్ పేర్ల యమున జంపన్న**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి (సాంబ),జనవరి26:** తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్ గా అవకాశం ఇచ్చి నన్ను కౌన్సిలర్ గా గెలిపించి మున్సిపాలిటీకి పంపించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మా ప్రియతమ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు కి అదేవిధంగా తనను ప్రోత్సహించి గెలిపించిన 4వార్డు ప్రజలకు,స్నేహితులకు ప్రతి ఒక్కరికీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తొర్రూర్ 4 వార్డు కౌన్సిలర్ పేర్ల యమున జంపన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్

● భూమి పూజ పేదలకు దుప్పట్లు పంపిణి

● సుంకరి శ్రీను చైతన్య సేవా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి





**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 26:** మండల కేంద్రంలో నిర్వహించిన సుంకరి శ్రీను చైతన్య సేవా కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారి దంపతులు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి దంపతులు పాల్గొన్నారుసుంకరి చైతన్య శ్రీనివాస్ గారి సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామ ప్రజలకు త్రాగునీటిని అందించడమే లక్ష్యంగా ఉందని వెల్లడించారు. ఈ ప్లాంట్ ప్రారంభమవడంతో పేద ప్రజల త్రాగునీటి సమస్యలు తొలగిపోతాయని, ఇది గొప్ప సేవా కార్యక్రమంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో 1000 మంది పేద ప్రజలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాలలో మార్పు తీసుకురావడానికి దాతలు చేస్తున్న సేవలు గొప్పవని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఏది అవసరమో అది అందించడంలో భాగస్వామ్యం కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు సుంకరి చైతన్య శ్రీనివాస్ వంటి దాతలు చూపుతున్న ఉత్సాహం ఇతరులకు స్ఫూర్తిదాయకమని, వారు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం మరెంతో మందిని ఉత్తేజపరుస్తుందని అభిప్రాయపడ్డారు. పేద ప్రజలకు సహాయం చేయడమే నిజమైన సేవ అని, ప్రజలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.. అర్హులైన నిరుపేదలందరికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న నీరు పేదలకు అందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై దాతలను అభినందించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం తీసుకుంటున్న ఈ ప్రయత్నాలను కొనసాగేలా చేస్తామన్న సంకల్పాన్ని వారు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హుమ్య నాయక్. మార్కెట్ కమిటీ చైర్మన్ తీరుపతి రెడ్డి.మండల నాయకులు, రంగు మురళి. శ్రీనివాస్. శతీష్. సైదులు. వేణు. రవీందర్ రెడ్డి. శ్యామ్. వెంకన్న. ఉప్పలయ్య. హరికృష్ణ. దేవేంద్ర. సంజీవరావ్. సంపత్.కార్యకర్తలు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీ ప్రగతి పథంలో నడిపిస్తా...

● ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా వేడుక

● ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విరెడ్డి







**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ):** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, మరియు కో అప్షన్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ కమిషనర్ శాంతి కుమార్. చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..మున్సిపల్ చైర్మన్ మరియు సభ్యులు పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని హృదయపూర్వకంగా అభినందించారు. తొర్రూర్ పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు..తక్షణ బాధ్యతల నుంచి విరమించినా, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందరూ అందుబాటులో ఉండాలని, సమాజానికి తాము చేసిన సేవలు సదా గుర్తుండిపోతాయని తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చైర్మన్ మరియు సభ్యులను ప్రత్యేకంగా సన్మానించి, వారికి మరెన్నో విజయాలు సాధించాలంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఏఈ రంజిత్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కాకిరాల హరిప్రసాద్,ఎన్ఆర్ఐ రాజేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు భూసాని రాము,తూణం రోజా,సంగీత రవి,పేర్ల యమునా జంపా,సునీత జై సింగ్, నర్కుటి గజానంద్,చేకిలేల అలివేలు,దొంగరి రేవతి శంకర్,కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్,కొలుపుల శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కో ఆప్షన్ సభ్యులు, గుండాల ఏకాంత నరసయ్య,కుర్ర కవిత శ్రీనివాస్,మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్,మేనేజర్ కట్టా స్వామి,ఆర్ఐ రాజయ్య,వార్డ్ ఆఫీసర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, పట్టణ ప్రజలు ,పెద్ద సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా వీడ్కోలు పలికారు.

## సావిత్రి భాయి పులే ఉమెన్ లెంజండ్ అవార్డు గ్రహీత సింగర్ సంధ్య పటేల్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి26:** సావిత్రి భాయి పులే ఉమెన్ లెంజండ్ అవార్డునీశ్రీ కొమ్మూరి చరిటేబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు యూనివర్సిటీ లో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డా.రామకృష్ణ గౌడ్, భక్కి కృష్ణ కళరత్న అవార్డు గ్రహీత కొమ్మూరి శ్రీనివాస్ చేతుల మీదగా సింగర్ సంధ్య పటేల్ అవార్డునీ అందుకున్నారు.జహీరాబాద్ అల్లిపూర్ బాల్ నాగర్ కి చెందిన సింగర్ సంధ్యా పటేల్ తను చిన్న వయసులోనే పాటతో బంధం ఏర్పడింది బయట సమాజం పట్ల ఎన్నో పాటలను పడుతూ తెలంగాణ ఉద్యమం లో ఎంతో కీలక పాత్ర పోషించి తన గోతు విప్పి పాటలు పడుతూ సమాజానికి ఎంతో సేవ చేస్తూ ఉన్నారు.ప్రాణం ఉన్నంత వరకు పాటతోనే ఉంట పాటతో నే మరణిస్త అని ఆమె శ్రీ చరిటేబుల్ ట్రస్ట్ కార్యక్రమాంలో ఉద్ఘాటించారు.ఈ సంధ్భంగా ఆమె మాట్లాడుతూ....ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణం తన తండ్రే అని అన్నారు.తన విజయానికి తన వెనక ఉండి నడిపించిన తన తండ్రి ప్రభాకర్ కి ఈ అవార్డు అకింతం చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి26:** జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఏ.నవీన్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్, అంబేద్కర్ భవన్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు బాల కృష్ణ ,వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సమావేశం లో ఎస్సీ,ఎస్.టి లపై జరుగుతున్న దౌర్జన్యాలను ఏ విధంగా ఎదురుకోవాలో అడ్వకేట్ జయ బాబుచే న్యాయ సలహాలు తెల్సుకోవడం జరిగింది.అలాగే ఈ సంఘం లో సభ్యుడు గా ఉండి మళ్లీ వేరే సంఘం లో కూడా సభ్యుడు గా ఉంటే వెంటనే సంఘం నుండి తీసివేయాలి ,ఎస్సీ కార్పొరేషన్ మళ్ళీ రి ఓపెన్ చెయ్యడానికి ఒక్క ప్రణాళిక నిర్వహణ చేశాము ఈ మూడు అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, వెంకటేష్,జయ బాబు,నవీన్,సుమన్, ప్రశాంత్,చెన్నేశ్వార్, సచిన్,వంశి, సతీష్, ఆర్వీంద్, ఉమకంత్, క్రాంతి,శ్రీనివాస్,జయ కుమార్ ,రమేష్ పాల్గొన్నారు.

## హెచ్ఎంఎటిలో వేణి భూషణ్ స్మారకోపన్యాసం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి26:** హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో దివంగత వేణి భూషణ్ స్మారక ఉపన్యాసం ఆదివారం స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది.హోమియో వైద్య పూర్వ అదనపు సంచాలకులు హెచ్ఎంఎటి గౌరవ సలహాదారు డా.శివశంకర్ కూనపరెడ్డి కుమారుడు వేణి భూషణ్ స్మృతిలో స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమానికి హెచ్ఎంఎటి అధ్యక్షుడు డా.గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేసి వైద్యులను ఆహ్వానించగా ప్రధాన కార్యదర్శి డా.గన్నంరాజు దుర్గాప్రసాద్ రావు అసోసియేషన్ నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్య సేవలు ఇతర కార్యక్రమాలను వివరించారు.అనంతరం యాన్ ఈవినింగ్ విత్ అవర్ టీచర్ ,ఎ హార్ట్ ఫుల్ కన్వర్ సెషన్ లో ప్రముఖ హోమియో వైద్యుడు , జెయస్పియస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.ప్రవీణ్ కుమార్ తో ప్రొఫెసర్ డా.టి.మురళి,దేవ్స్ హోమియో కళాశాల వైస్ ప్రిన్సిపాల్,జె.యస్.పి.యస్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.బి.భావన లు ,మెడిసిన్,హోమియోపతి అంశాలపై వివిధ సందేహాలను నివృత్తి చేసారు. తదుపరి సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ లోని అన్ని హోమియో కళాశాలల ఉపాధ్యాయనిలను హెచ్ఎంఎటి తరపున సన్మానించారు.తర్వాత సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సీసీఆర్హెచ్) వారు ఆమోదించిన (ఎస్టిఎస్హెచ్)అవార్డ్ విద్యార్థులను ఆయా హోమియో కాలేజ్ ల వారి గైడ్ లను సత్కరించారు.అసోసియేషన్ గతంలో నిర్వహించిన హోమియోఫెస్ట్ క్విజ్ లో లైఫ్ మెంబర్ షిప్ సాధించిన విద్యార్థులను సన్మానించి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ డా.శివశంకర్ కూనపరెడ్డి , శాంతిశాంతి హోమియోపతి పురుషోత్తం,శాంతి అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, డా.సి.వి.స్వామి,డా.మాణిక్ ప్రభు,డా.ఆనంద్ రావు , డా,రాజేశ్రీ పిషా,డా.వేణుగోపాల్ గౌరి ,సహాయ కార్యదర్శి డా.గౌతం రాళ్ళబండి,డా.హర్షిత, చాముండేశ్వరి,కళాశాలల అధ్యాపకులు, మెడికోస్ , ప్రాక్టీషనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- వేడుకలకు హాజరైన కరస్పాండెంట్ మరియన్న చైర్పర్సన్ విజయ




**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 26:** దంతాలపల్లి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా, దేశభక్తితో ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను తెలియజేసేందుకు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల వేశధారనతో విద్యార్థులను తయారు చేసి కానివిందు చేశారు.నివాళులర్పించేందుకు పాఠశాల విద్యార్థులచే ఆకట్టుకునే ర్యాలీ నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్న ఈ ర్యాలీలో రంగురంగుల ఫ్లోట్లు, దేశభక్తి గీతాలు, రిపబ్లిక్ డే విశిష్టతను తెలిపే స్కిట్‌లు ప్రదర్శించారు. విద్యార్థులు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం మరియు జాతీయ ఐక్యత యొక్క ప్రాముఖ్యత గురించి సందేశాలతో కూడిన ప్లకార్డులు మరియు బ్యానర్‌లను కూడా పట్టుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ మరియన్న జరిగించినటువంటి గణతంత్ర దినోత్సవ ర్యాలీని మరియు విద్యార్థులచే స్వతంత్ర సమరయోధుల రూపంలో వేసినటువంటి అద్భుతమైన నటన సమాజానికి దాని ప్రాముఖ్యతను తెలియజేయడం మాకు గర్వకారణం. ఈ ఊరేగింపును నిర్వహించడానికి మా విద్యార్థులు విశేష కృషి చేసారని మరియన్న సభ ముఖాన తెలియచేశారు. ఈ ర్యాలీ ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని, రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను చాటేందుకు విద్యార్థులు చేస్తున్న కృషిని అభినందించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దంతాలపల్లి సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని దాని ప్రాముఖ్యతను సమాజానికి చాటారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియన్న , ఛైర్పర్సన్ విజయ మేడం , ప్రధానోపాధ్యాయుడు, క్రాంతి కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ క్రీడాకారులు భారీ ర్యాలీ

- యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ గ్రాండ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్
- పట్టణ చౌరస్తాలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి26:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని యాదవ్ బుడోకన్ కరాటే క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా కరాటే క్రీడాకారులు రామకృష్ణ టాకీస్ నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి పలు ప్రదర్శనలు చేసి అందరిని అబ్బురపరిచారు.ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,కరాటే క్రీడాకారులు, కరాటే మాస్టర్స్ తదితరులు పెద్ద ఎత్తున పాలొగొన్నారు.

# లక్ష్మీ నరసింహా కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- నెహ్రు విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీవాసులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి26:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డులో చాచా నెహ్రూ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ తర్వాత జాతీయగీతం తో వందన సమర్పణ గావించి, కార్యక్రమానికి విచ్చేసిన పలువురు చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి, మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్, ఇంజమూరి గోపాల్ తో పాటు టాప్సన్ వెంకటేష్, మాజీ వార్డ్ సభ్యుడు ఆర్ఎన్ రాజు, మధుసూదనా చారి, న్యాయ వాదులు కృష్ణశర్మ, నరేందర్, రఘుమారెడ్డి, జీవన్, సంపత్, వెంకట్ రెడ్డి, యాదయ్య లతో పాటు మీడియా మిత్రులు, పలువురు కాలనీ వాసులు పాల్గొని గణతంత్ర దినోత్సవ సంబరాలను అంబరాన్ని అంటించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు తమ కాలనీలో ఘనంగా జరగడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.



# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పలు కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాగరాజు. ఎండిఓ ఆఫీస్ లో కే మాధవి. పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై సురేష్. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య. వెలుగు కార్యాలయంలో వీరయ్య.ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ సంపేట రామ్ గౌడ్. బీసీ హాస్టల్ ఎస్సి హాస్టల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా జాతీయ జండాను ఎగరేసినఅధికారులు అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు పలు గ్రామాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి బడి పిల్లలకు చాక్లెట్ బిస్కెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్. డోర్నకల్ యూత్ సంఘం నాయకులు రేఖ అనిల్. మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు మండల టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్. మాజీ యూత్ అధ్యక్షులు జిల్లా నాయకులు బండి రమేష్. ఉప సర్పంచ్ కర్ల నాగన్న.అనంతరంఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలునరసింహుల పేటయాంకర్ వాయిస్గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పలు కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాగరాజు. ఎండిఓ ఆఫీస్ లో కే మాధవి. పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై సురేష్. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య. వెలుగు కార్యాలయంలో వీరయ్య.ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ సంపేట రామ్ గౌడ్. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా జాతీయ జండాను ఎగరేసినఅధికారులు అనంతరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు పలు గ్రామాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి బడి పిల్లలకు చాక్లెట్ బిస్కెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్. డోర్నకల్ యూత్ సంఘం నాయకులు రేఖ అనిల్. మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు మండల టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్. మాజీ యూత్ అధ్యక్షులు జిల్లా నాయకులు బండి రమేష్. ఉప సర్పంచ్ కర్ల నాగన్న. పాటు తదితరులు పాల్గొన్నారు అనంతరం76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జెండాను ఆవిష్కరించిన ఎస్సై సురేష్... ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన పోలీస్ క్రీడల్లో 100 మీటర్ల పరుగు పందెంలో మూడవ బహుమతి సాధించిన ఎస్ఐ సురేష్ ను తోటి పోలీస్ సిబ్బంది అభినంది శాలువాతో సత్కరించారు.

# బీసీ హాస్టల్‌లో పలు సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ప్రసాద్



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 26:** ఎమ్ఆర్పిఎస్ ఆధ్వర్యంలో నరసింహులపేట మండల కేంద్రం లో ఉన్నటువంటి బీసీ హాస్టల్ ను సందర్శించడం జరిగింది. విద్యార్థులతో వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది .అనంతరం వారితో కలిసి భోజనం చేయడం జరిగింది.వారి సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాడుతామని వారికి చెప్పి . వీలైనంత తొందరగా వారికి పడుకోవడానికి బెడ్స్ మరియు,బెడ్ షీట్స్ వచ్చేలా చేస్తామని వారికి చెప్పడం జరిగింది. ఎమ్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చినా ఎమ్ ఆర్ పి ఎస్,ఎమ్ఎస్ఎఫ్ విద్యార్థులకు అండగా ఉంటుందని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ఇరుగు రవీందర్ నరసింహుల పేట ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దురు శ్రీ పాల్ మాదిగ , మండల అధ్యక్షులు అయినాల వెంకన్న మాదిగనర్సంపేట గ్రామ కమిటీ సభ్యులు అధికార ప్రతినిధి కొమిరా ఉపేందర్, గౌరవ సలహాదారుడు ఎమ్ ఎస్ ఎఫ్ నాయకులు దూరు పరశురాములు పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెళ కట్టలేనివి..!!

- ప్రధానోపాధ్యాయులు బొమ్మరతి సాయిలు

**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 26:** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ప్రధానోపాధ్యాయులు బొమ్మారాతి సాయిలు కొనియా డారు.ఆదివారం మండలంలోని శ్రీరామగిరి ప్రాథమికోన్నతపాఠశాలలో గణ తంత్ర దినోత్స పురస్కరించు కొని పారిశుధ్య కార్మికులకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హెచ్ ఎం సాయిలు మాట్లాడుతూ,పల్లెలో ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలంటే వారు చేసే సేవలపై ఆధారపడి ఉంటుందని, అలాంటి వారిని ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించుకోవడం మా పాఠశాలకు దక్కిన గౌరవంగా భావిస్తు న్నామన్నారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రేమ అనురాగం ఆప్యాయతగా కలిగి ఉండడం మన బాధ్యత భావించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్య కార్మికులకు యూనిఫాం,శాలువాలు పూలమాలలతో జంజిరాల వెంకట్రాం నర్సయ్య, పరుశరాములు,భిక్షపతి,నాగయ్య,కొమురయ్య వెంకన్న లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విలియమ్స్,భాగమ్మ, పెరుమాండ్లయాదగిరి, కవితగొట్టి ముక్కుల శ్రీనివాస్ రెడ్డి,కొత్త నర్సింహా రెడ్డి,మాధురి, పురప్ర ముఖులు కళాధర్ రాజు,డోనికని అశోక్ భిక్షం,కృష్ణ,ఇటికాల శ్రీను,మాధరి ప్రశాంత్,తది తరులు పాల్గొన్నారు.



# గుర్రాల మంజుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ప్లేట్స్ పంపిణి



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 26:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని రేపోని గ్రామానికి చెందిన కీ.శే.గుర్రాల మంజుల జ్ఞాపర్థంగా జెడ్పిఎచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు 110 ప్లేట్స్ ప్రధానోపాధ్యాయులు వి. రవి ఆధ్వర్యంలో పంపిణి చేసారు. గుర్రాల మంజుల కుమారుడు గుర్రాల నితిన్,భర్త గుర్రాల లింగయ్య చేతులమీదుగా పాఠశాల ఈరోజు ప్లేట్స్ ను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు యాకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు లింగారెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు గడ్డం ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మిత్రునికి చేయూత..

- డోర్నకల్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా తరుపున బియ్యం,ఆర్థిక సహాయం అందజేత..



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 26:** దంతాల పల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన ఈటివి నియోజక వర్గ జర్నలిస్టు జుజ్జూరి వెంకటేశ్వర్లు మాతృమూర్తి జుజ్జురి ముత్తిలింగమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందింది.వెంకటేశ్వర్లు కుటుంబాన్ని డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా బృందం పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.వారి కుటుంబానికి ఎలాక్ట్రానికి మీడియా తోడుగా ఉంటుందని అన్నారు.దీంతో పాటుగా 10వేల రూపాయలు, క్వింట బియ్యాన్ని అందచేసారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజక వర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెలమల్ల కిరణ్,కార్యదర్శి గండి విష్ణు, సృజన్,సతీష్,నర్శన్న పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో గణతంత్రం దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 26:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థిని విద్యార్థులు సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద గణతంత్రం దినోత్సవ సందర్భంగా పలు ప్రదర్శనలు చేసి అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, అహ్మద్ మాస్టర్ ( బ్రూస్ లీ )మాట్లాడుతూ కుంగ్ ఫు శారీరక దృఢత్వానికి,మానసిక ఉల్లాసానికి,బాల బాలికల ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి కుంగ్ ఫు ని అందరూ ఆదరించి తమ తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలని మాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ మాస్టర్ (బ్రూస్ లీ) విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి ఉత్తమ ఉద్యోగ అవార్డు

**తొలి అక్షరం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందంకి రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉత్తమ ఉద్యోగ అవార్డులు ఇచ్చిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి సన్మానం చేసిన నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల ఎమ్మార్వో రాజ్ కుమార్,ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 26:** దంతాలపల్లి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో చంద్ర రాజేశ్వర్ రావు, ఎంపీడీఓ కార్యాల యంలో వివేక్ రామ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై పిల్లల రాజు, జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందచేశారు. మండల గర్ధావారి నజుముద్దీన్, ఎంపీవో అప్సర్ పాషా, కార్యాలయాల సిబ్బంది, రేషన్ డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రెప రేపరేపలిడిన మువెన్నల జెండా

## - మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు








**తొలి అక్షరం/పెద్దవంగర జనవరి 26:** మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుమాధవ్, రైతు వేదికలో ఎ ఓ స్వామి నాధు.పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్ , ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రమణాచారి,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ , బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుధాకర్, ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిలు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సిబ్బంది , తదితరులు కలిసి మువెన్నల జెండా ను ఎగురావేశారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**తొలి అక్షరం/నర్సింహులపేట, జనవరి 26:** మండల కేంద్రానికి చెందిన ఎరనాగి శ్రీనివాస్ ఆదివారం అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారికిఅండగా ఉంటామని హామీ ఇచ్చారు . మాజీ ఎమ్మెల్యే వెంట మహబూబాద్ జిల్లా గ్రంథాల మాజీ అధ్యక్షులు గుడిపూడి నవీన్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్,కొత్త రవీందర్ రెడ్డి,సంకపల్లి నరసింహారెడ్డి,బండ బిక్షం రెడ్డి,ఎండి కాజామియా,కర్ల నాగన్న, దాసరోజ రామాచారి,రేఖ శ్రీను,అలువాల నవీన్ తదితరులు ఉన్నారు.



# శంషాబాద్ పట్టణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- శంషాబాద్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసిన లారీ యూనియన్ సభ్యులు
- గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు నందకిశోర్
- జెండా ఆవిష్కరణలో పెద్ద ఎత్తున పాల్గొన్న లారీ అసోసియేషన్ సభ్యులు





**తొలి అక్షరం/శంషాబాద్, జనవరి26:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శంషాబాద్ పట్టణంలోని లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులు కాచారం సుధాకర్ పటేల్( గబ్బర్ సింగ్ ) ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ జెండా ఆవిష్కరణ మహోత్సవంలో శంషాబాద్ పట్టణ బిజెపి సీనియర్ నాయకులు మరియు శంషాబాద్ పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు నందకిషోర్ పాల్గొని జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఆదర్శాలను పరిరక్షించడానికి, సంపన్న భారతదేశాన్ని నిర్మించడానికి తమ ప్రయత్నాలను బలోపేతం చేయాలనే సంకల్పాన్ని ఎందరో స్వాతంత్ర సమరయోధులు పునరుద్ఘాటించారన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు.రాజ్యాంగ పరిరక్షణ మన అందరి చేతుల్లో ఉందని దానిని పరిరక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో కాచారం సుధాకర్ పటేల్(గబ్బర్ సింగ్) మాట్లాడుతూ. శంషాబాద్ పట్టణంలో గత పది సంవత్సరాలుగా శంషాబాద్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ జెండా పండుగను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న అసోసియేషన్ సభ్యులకు నాయకులకు, ఓనర్లకు మరియు డ్రైవర్లకు గణతంత్ర వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చంగల్ శ్రీనివాస్, మంకల్ యాదవ్, కర్నూలు పంచలింగాల చేపలనాయుడు, సర్వర్, మణి పటేల్, గణేష్ పటేల్ మరియు డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.


# ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ షాద్ నగర్ యూనిట్ ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి26:** తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ షాద్ నగర్ యూనిట్ ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పెన్షనర్స్ భవన్ పై ఉదయం 8గంటల 35 నిమిషాలకు అధ్యక్షులు రామారావు జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. జెండావిష్కరణ కార్యక్రమంలో షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మరియు చౌలపల్లి ప్రతాపరెడ్డి, భీష్మ కిష్టయ్య, ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు పాల్గొని జయప్రదం చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో శ్రీ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క సమస్యలను పరిష్కరించడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కార్యాలయంలో జరిగిన సమావేశానికి రామారావు అధ్యక్షత వహించి అనేక సమస్యల పైన చర్చించడం జరిగింది. లైఫ్ సర్టిఫికెట్లు, ఐడి కార్డులు, ఇన్కమ్ టాక్స్ మొదలైన అంశాలను తెలియజేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సరాపు జగదీశ్వర్ మాట్లాడుతూ పాన్ కార్డు యొక్క అప్డేట్ గురించి తెలియపరిచారు. జిల్లా కార్యవర్గ సభ్యులు దుగ్గు శేకరయ్య మాట్లాడుతూ సమస్యల పైన కలిసి పోరాడతామని తెలిపారు. షాద్నగర్ యూనిట్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ వేదికపైకి పెద్దలందరిని ఆహ్వానించి సభ్యత్వం కు సంబంధించిన విషయాలను, ఆధార్ కార్డు యొక్క అప్డేట్ను, సీనియర్ సిటిజన్స్ కార్డు పొందే విధానము తెలియజేయడం జరిగింది. కోశాధికారి పాండు మాట్లాడుతూ ఆర్థికంగా బలపడాలని తెలియజేశారు. కార్యవర్గ సభ్యులు యాదగిరి ఆచారి. శ్రీమతి గిరిజ, ఎం. నరసింహులు శ్రీ స్వరాజ్ బాబు, గంగారెడ్డి ఆరోగ్య సమస్యలపై మాట్లాడడం జరిగింది. శ్రీ గోపాల్ రావు, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అలీ, గఫ్ఫార్, చెన్నయ్య, రమాదేవి, ప్రేమకల, సామ్రాజ్యం, శ్రీమతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చివరగా సంఘ సభ్యులు శ్రీ మదన్మోహన్ రెడ్డి షాద్నగర్ గ్రంథాలయం గ్రేడ్ 1 చైర్మన్గా పదవి బాధ్యతలు తీసుకున్నందుకు గాను వారిని శాలువా మరియు మేమెంటుతో సన్మానం చేయడం జరిగింది. షాద్నగర్ తాలూకా జేఏసీ కన్వీనర్ శ్రీ బాల్రాజ్ యాదవ్ని శాలువాతో సన్మానించడం జరిగినది. కోశాధికారి పాండు ముగిసినది.

# రక్తదాన శిబిరము, అవయవ దాన అవగాహన కార్యక్రమము

- ఇండియన్ పీడియాట్రిక్ అకాడమీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం
- కార్యక్రమాన్ని నిర్వహించిన షాద్నగర్ పట్టణ ప్రముఖ డాక్టర్ ప్రేమ్ కుమార్
- రక్తదానం చేసిన 24వ వార్డు సభ్యులు జీవన్ సంపత్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 26:** రక్తదానం వలన ఒకరి ప్రాణాన్ని నిలిపిన వారమవుతామని, అవయవ దానం వల్ల మరొక జన్మ లభిస్తుందని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. షాద్నగర్ పట్టణ ప్రభుత్వ దవాఖానాలో ఇండియన్ పీడియాట్రిక్ అకాడమీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖ డాక్టర్ ప్రేమ్ కుమార్ రక్తదాన మరియు అవయవదాన అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 24వ వార్డు సభ్యులు జీవన్ మరియు సంపత్ లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు ఇంజమూరి గోపాల్, యువసత్తా లక్ష్మణ్, జీవన్, సంపత్, వెంకట్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 76వ,ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలి





**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశానికి మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన "గణతంత్ర దినోత్సవం" సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను, స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా యూత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 'గణతంత్ర దినోత్సవ' శుభదినం సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలు, దేశాన్ని సమున్నత స్థాయిలో నిలిపిన మహనీయులు అందరినీ స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని హితవు పలికారు. ఈ సందర్భంగా 76వ, గణతంత్ర దినోత్సవం లో జెండా ఆవిష్కరణ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ రాజ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళిగౌడ్, బత్తిని ఎల్లయ్యగౌడ్, పాత తండ సహదేవ్, పులి రాజ్ కుమార్, ఎలుక అశోక్, లింగాల వెంకన్న,గూగులోత్ శ్రీనివాస్,గంగపురి రాము,తొగరు రాజు, బానోత్ జగదీష్, ఎదురబోయిన కమలమ్మ,ఎలుక డేవిడ్ లు గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నెహ్రూ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి
- స్వేచ్ఛ వాయువులతో స్వతంత్ర భారతంలో మనం ఉన్నామంటే కారణం అంబేద్కర్
- అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతావనికి అన్ని హక్కులు కల్పించింది
- ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- షాద్ నగర్ పట్టణ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి26:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత దేశ ప్రజల స్వేచ్ఛ వాయువులతో, సుఖ సంతోషాలతో జీవిస్తున్నారంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమేనని షాద్నగర్ పట్టణ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నెహ్రూ కాలనీలో చెంది తిరుపతి రెడ్డి జాతీయ పతాకావిష్కరణ కావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తుందని, ప్రతి బలహీన బడుగు వర్గాలను ఆదరిస్తుందని, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వాలు ప్రసాదిస్తుందని, భేద భావాలు లేకుండా అందరికీ సమానత్వం ప్రసాదించుతుందని, అసలు కాంగ్రెస్ అంటేనే ప్రజలు ప్రజలు అంటేనే కాంగ్రెస్ అని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలు అమలు చేస్తున్నారని ఆ పథకాల కు సంబంధించిన ఆయా లబ్ధిదారులకు లాభం చేకూరుతుందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతె ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ అంటేనే బడుగు బలహీన వర్గాల్లో ఒక విశ్వాసం అని, తను నమ్మిన సిద్ధాంతం కోసం వెనకడుగు వేయని వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యా వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నారని, ఆయనతో పాటే మేమంతా ఆయన వెంట ఉండి నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నామని, గత పది ఏళ్ల పాలనలో అదొగతి పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెంది తిరుపతి రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాలనీ వాసులతోపాటు పట్టా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలయ్య అభిమానులకు స్వీట్ల పంపిణీ



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో నెక్కొండ సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో నందమూరి బాలకృష్ణ అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. అఖిలభారత నందమూరి అభిమాన సంఘాల ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేసు లక్ష్మణ్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ వారసుడుగా నటనలో తనకంటూ ఒక ప్రత్యేకతను తెలుగునాట అభిమానులకు చూపించారని, అనర్గళంగా డైలాగులు చదివే సత్తా నందమూరి కుటుంబానికి ఉందని తన నటనను డైలాగుల పరంపరను పరిగపలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి గౌరవించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి నందమూరి బాలకృష్ణ అభిమానుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నందమూరి బాలకృష్ణ అభిమానులను అభినందించారు. నెక్కొండ తాసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ వేముల రాజ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ పాలకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, సీనియర్ అసిస్టెంట్ నవీన్ , రాజేష్, సుధాకర్ ,నవీన, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కార్యదర్శి కృష్ణ మీనన్,, నగర గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గణతంత్ర దినోత్సవ అవార్డు గ్రహీత దయ్యాల సదానందం, పిఎసిఎస్ సహకార సంఘం బ్యాంకులో చైర్మన్ మారం రాము ,సీఈవో మోడెం సురేష్, పోలీస్ స్టేషన్లో, సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, తో పాటు జర్నలిస్టులు బివియన్ శాస్త్రి, మునిగ ప్రభాకర్ , దాసరి శ్రీనివాస్,పలుసం పూర్ణచందర్ ,సంఘని మధు, పబ్బతి సుధాకర్ డెక్క సాయికుమార్ పలు కార్యాలయలలో, స్వీట్లు పంపిణీ చేసిన అభిమానులు.నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎం నరసింహారెడ్డి, గరికపాటి రామ్ గోపాల్, ఉపేందర్, నంచర్ల లక్ష్మణ్ చారి, పైండ్ల రాములు, కాశ బోయిన మల్లయ్య, కొత్త వీరారెడ్డి ,యస్.ఉపేందర్, కాశ బోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రాంతి హై స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హైస్కూల్ చంద్రుగొండ లో 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం అత్యద్భుతంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ మాట్లాడుతూ 76 వసంతాలు పూర్తి చేసుకున్న గణతంత్ర భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులలో విద్యా వ్యవస్థ, యువత, పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ముఖ్యంగా ప్రజాపాలన ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి విద్యార్థుల యొక్క భవితవ్యాన్ని తెలంగాణ రాష్ట్రంలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని,విద్యార్థులను దేశానికి అన్నం పెట్టే రైతన్న వేషధారణలో, దేశాన్ని కాపాడే జవానులుగా కొంతమంది విద్యార్థులను అదేవిధంగా హిందూ, ముస్లిం భాయి, భాయి అనే విధంగా దేశంలో ఉండేటటువంటి నను మూలాన నుండి సంస్కృతులను, చాటి చెప్పే విధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలో విద్యార్థిని విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహించడం జరిగింది. విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవాలు కూడా చేయడం జరిగింది.భారతదేశం అత్యంత ప్రాముఖ్యత కలిగిన సాంస్కృతుల సంప్రదాయాల నిలయం. అలాంటి ఆచరణ సంప్రదాయాలను సంస్కృతిని, భావి భారత పౌరులకు అందించేటటువంటి బాధ్యత కేవలం గురుతర బాధ్యత కేవలం ఉపాధ్యాయులదేనని తెలియజేయడం జరిగింది. విద్యార్థుల్లో ఉండేటువంటి సృజనాత్మకతను వెలికి తీసే క్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి,విద్యార్థులు ఏదో ఒక ప్రతిభ ఉంటుందని వెలికి తీస్తే ప్రతి ఒక్కరు కూడా ప్రముఖమైన పాత్ర పోషించడం జరుగుతుందని, అది కేవలం పాఠశాలల లోనే సాధ్యమవుతుందని, క్రాంతి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఏ,సదానందం, సిహెచ్, సూరయ్య,బి, రమేష్, సిహెచ్ రాజమౌళి,జి, సంపత్, పి, సుమన్,డి శ్రీనివాస్, ఫిజిక్స్ సతీష్, ఈ, మాధవి, రవళి, రమాదేవి, శిల్పా,పద్మా, కవిత, సౌజన్య మేడం లు పాల్గొన్నారు.

# విధి నిర్వహణపట్ల మరింత బాధ్యతలను పెంచింది

- మండల ఇరువురు అధికారులకు విశిష్ట ప్రశంస పత్రాలు
- ఎస్సై చిర్ర రమేష్ బాబు,అధ్యాపకులు మర్శకట్ల అనిల్ మార్





**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి,26:** గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా ఆధికారులు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా విశిష్ట ప్రశంసా పత్రాలను అందుకొవడం విధి నిర్వహణలో మరింత బాధ్యతలను పెంచిందని ఎస్సై రమేష్ బాబు , ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ మర్శికట్ల అనిల్ కుమార్ అన్నారు.ఆదివారం76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ చేతుల మీదుగా విశిష్ట ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఎస్సై స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహి స్తుండగా,అనిల్ కుమార్ ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా,జిల్లా ఎన్ ఎస్ ఎస్ కన్వీనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న అనిల్ కుమార్ ను జిల్లా ఇంటర్ అధికారి మదర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డి, అధ్యాపక బృందం, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు,అనిల్ కుమార్ ఇరువురు మాట్లాడుతూ, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని, దీని స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవలు జిల్లా మండల ప్రజలకు అందించట్టం జరుగుతుందన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్

**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 26:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ లో ఆదివారం శ్రీరామంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీరామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ..భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని ప్రస్తావించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, గణతంత్ర వ్యవస్థద్వారా మన దేశం సాధించిన ప్రగతిని వివరిస్తూ మన సంస్కృతిక విలువలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ కార్యకర్తలు జనరల్ సెక్రెటరీ పేర్ల వీరస్వామి, తెలంగాణ సెక్రటరీ తూర్పాటి సుబ్రహ్మణ్యం, మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు తూర్పాటి సతీష్, పస్తం లక్ష్మణ్, తెలంగాణ సలహాదారుడు తూర్పాటి వెంకటేశ్వర్లు కుల పెద్ద మనుషులు,పేర్ల ఆంజనేయులు, అల్లం అంజయ్య, పేర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు




# భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి: కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్





**తొలి అక్షరం/నెల్లికుదురు, జనవరి 26:** భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ విద్యార్థులకుసూచించారు. ఆదివారం మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ జెండా ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలని,ప్రపంచ మేధావిగా అంబేద్కర్ ను ప్రశంసిస్తూ వివిధ దేశాల అధినేతలు కొనియడాడం మన దేశానికి గర్వకారణ మన్నారు.అంబేద్కర్ రచించిన “భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి”లాంటిదన్నారు.గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రంజిత్,మహేందర్,మద్దెల శ్రీనివాస్,సత్యనారాయణ,యాకాంబ్రం, నరేష్, అక్బర్ అప్సర్ ,హరిప్రసాద్ సుమలత, రమ, జ్యోతి సరిత, సుస్మిత ,భార్గవి స్వప్న ,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత కందుల జీవన్ కుమార్



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పుల్ గ్రామానికి చెందిన కందుల జీవన్ కుమార్ రోడ్డు రవాణా ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి ములుగు డివిజన్లో లో చాలా చాకచక్యంగా ఉద్యోగరీత్యా బాధ్యత నిర్వహిస్తున్న క్రమంలో డి ఎ వో,టి జీ,ఆర్ అండ్ బి డివిజన్ ములుగు శ్రీ దివాకర్ తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్, శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క ) తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యుల చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ లో ఉద్యోగ రీత్యా అత్యుత్తమమైనటువంటి ప్రతిభను కనబరుస్తూ, తనదైన శైలిలో ఉద్యోగ బాధ్యత కొనసాగిస్తున్న కందుల జీవన్ కుమార్ ములుగు డివిజన్లో బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు గాను ఉత్తమ ఉద్యోగ అవార్డును జనవరి 26, 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి పదవ తరగతి బాల్య మిత్రులు ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ ఐ సి, బొడ్డుపల్లి సతీష్ హనుమాన్ రేడియం అండ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ నెక్కొండ, రాకం రవి, బొడ్డుపల్లి సమ్మయ్య, కాగు రమేష్, చీనూరి స్వామి, గూగులోత్ శేఖర్, కొయ్యడ సుధాకర్, కొయ్యడ ఐలయ్య, కొయ్యడ వెంకన్న, పులి రాంబాబు, వీరన్న, శైలజ, రజిత, శ్రీవాణి,జ్యోతి, ముంతాజ్ బేగం, తిరుమల,శాంత, లక్ష్మీకాంత, శోభ, సుజాత లూ హృదయపూర్వక ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 26:** దంతాలపల్లి మండలలో ఆదివారం నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాటం సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ బేడ (బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం దంతాలపల్లి గ్రామ అధ్యక్షులు అల్లం రామనర్సయ్య పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్లం రామనర్సయ్య మాట్లాడుతూ.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు అల్లం చంద్రశేఖర్,ఉపాధ్యక్షుడు నర్కుటి శ్రీమధు,కులపెద్దమనుషులు బూతం నర్సింహ,తూర్పాటి ఎర్రగట్టు, తూర్పాటి మల్లికార్జున,నర్కుటి సీతారాములు, గ్రామసభ్యులు నర్కుటి మంగయ్య, బూతం రామారావు, తూర్పాటి మల్సూరు, బూతం కృష్ణ,అల్లం సాయికుమార్, కళ్యాణి సాయికృష్ణ,నర్కుటి మధు, రేబెల్లి సాయి, బూతం మధు,పస్తం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

**తొలి అక్షరం/పరకాల, జనవరి 26:** పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవీకాలం శనివారంతో ముగియగా.., ఆదివారం రోజున హనుమకొండలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను,కో-అప్షన్లను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు మీపై నమ్మకంతో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్ధంగా,పారదర్శకంగా ఐదేళ్లు సేవలందించిన కౌన్సిలర్లను అభినందించారు. పదవి ఉన్న లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. పరకాల పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కాంగ్రేస్ ప్రభుత్వం వైఫల్యాలను,మోసాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని,మరోసారి పరకాల మున్సిపాల్టీపై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమాలో వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కో-ఆప్షన్లు తదితరులు పాల్గొన్నారు.



# నూతన అంబేద్కర్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుక



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 26:** మండల కేంద్రంలోని పనికిరా గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఉపాధ్యక్షుడు.చెరుకు కళ్యాణ్.గౌరవ అధ్యక్షులు .చెరుకు తరుణ్.క్యాషియర్ సందీప్.ముఖ్య సలహాదారులు. సంపత్. అనిల్ కరుణాకర్.అశోక్.యూత్ సభ్యులు.శ్రవణ్. జీవన్.శశాంక్. చందు. పందు.నెమలి. తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిపించారు.

# మంద పెద్ద సోమయ్య జ్ఞాపకార్థంగా అఖిల సుప్రియ విద్యార్థులకు చిరు కానుకలు



**తొలి అక్షరం/చెన్నారావుపేట, జనవరి 26:** మండల కేంద్రంలోని లింగగిరి గ్రామానికి చెందిన మంద పెద్ద సోమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు అఖిల మరియు సుప్రియ విహాన్ గౌడ్ లు నర్సంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థుని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థుల కు చిరు కానుకలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మంద సోమయ్య కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమ నాయకుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు

- మారం రాము - పిఎసిఎస్ చైర్మన్ నెక్కొండ



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము కి, జన్మదినం సందర్భంగా సొసైటీ ఆవరణలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన. నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ నాయకులు కొణిజేటి బిక్షపతి, బొడ్డుపల్లి రాజు, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మరియు నెక్కొండ మండల తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ , పబ్బతి సుధాకర్( ప్రజా గొంతుక ) పాత్రికేయ మిత్రులు, పీ ఏ సి ఎస్ సొసైటీ సీ, ఈ,ఓ, మోడం సురేష్ , గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల నృత్యా విచిత్ర వేష ధారణ..

**తొలిఅక్షరం/నెల్లికుదురు,జనవరి 26:** 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులు ప్రదర్శించిన నృత్య ,విచిత్ర వేష ధారణ అందరిని ఆకట్టుకు న్నాయి.ఆదివారం మండలంలోని రామన్న గూడెం ప్రాథమికొన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు భారత మాత,వందేమాతరం నృత్య ప్రదర్శన ప్రదర్శించి గ్రామస్తుల పాఠశాల ఉపాధ్యాయుచే ప్రశంశలు అందుకున్నారు.విచిత్ర వేష ధారణ ప్రదర్శించిన విద్యార్థినిలు చీకటి ఐశ్వర్య,అంజలి, ఈర్శ్య,నిత్యజ,అఖిలాండేశ్వరి,ప్రదర్శించిగా ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మచ్చ సోమయ్య,బతుక బుచ్చిరామయ్య, రమేష్,సునీల్ గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

